

మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, నవంబర్ 16, 2023 పేజిలు :

తెలంగాణ ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవనన్ ను

# బాంబులు వేసి కూల్చినా తప్పలేదు

**- తెలంగాణ పౌరుషానికి...దోపిడి దొంగలకు మధ్య జరిగే యుద్ధమిది**
**- రాష్ట్ర ప్రజలు ఇచ్చే తీర్పుతో పెను సునామి సృష్టించబోతుంది**
**- నిజాయితీ గడపై అవినీతి పల్లా కావాలా.. ప్రతాప రుద్రుడు కావాలా**
**- కల్వకుంట్ల కుటుంబం శతాబ్దకాలానికి సరిపడా సంపాదించారు. -**
**- జనగామ ప్రజల చేతిలో రాష్ట్ర భవిష్యత్ ఉంది**
**టీబీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి**

**జనగామ, నవంబర్ 15, మనం ప్రతినిధి :** జనగామ గడ్డపై దేవాదులు ఉప్పొంగి వరదలై ప్రవహిస్తే ఎలాగుంటుందో, భహిరంగ సబకు వచ్చిన జనాన్ని చూస్తుంటే అలానే ఉందని ఈ గడ్డమీద పోరాటల బిడ్డలు కదం తొక్కిన నాటి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్లు చేసిన పపోరాటం గుర్తుకొస్తుందని, ఈ ప్రాంతం కొమరవెల్లి మల్లన్న, నిజాకారులకు రాజాకారులకు మధ్య సాయుధ రైతాంగ పోరాటం చేసి నేలకొరిగిన వీరులు పుట్టిన భైరాన్‌పల్లి లాంటి ప్రాంతం జనగామలో ఉండడం గొప్పవిషయమని, ఇలాంటి ప్రాంతంలో అమరుల త్యాగాలను చూడలేక సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇస్తే రాష్ట్రాన్ని నలువైపుల దోచుకు తింటున్న దోపిడి దొంగల కల్వకుంట్ల కుంటుంబానికి తెలంగాణ పౌరుషానికి మధ్య జరిగే పోరులో ముఖ్యమంత్రి కాళ్ల వద్ద ఉండే పల్లా కావాలా, ప్రజల మధ్య ఉండే ప్రాంతీయ వాసుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కావాలా జనగామ ప్రజలే తేల్చాలని ప్రజా అవసరాల నిమిత్తి తెలంగాణ భవన్ ను నిర్మాణం చేసుకుంటే తెలంగాణ భవన్లోకి ప్రజలకు ప్రవేశం లేని తెలంగాణ భవనన్ ను బాంబులు వేసి కూల్చినా తప్పులేదని. టీపీసీసీ అద్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 45 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పెంచి పోషించిన పొన్నాల లక్ష్మయ్య దొంగల సంకలో చేరి తల్లి ఎదలమీద తన్నినా ఎంతటి పెద్ద నాయకుడినైనా లెక్క చేయకుండా సభకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటే ఏంటో నిరూపించారని అన్నారు. జనగామ నియోజక వర్గంలో పోటీ పడుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి సంగతి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అర్ద నగ్న ప్రదర్శన చేసి పల్లా గో బ్యాక్ అంటూ కన్న తండ్రి అయినా తప్పు చేస్తే క్షమించ వద్దు అంటూ ముత్తి రెడ్డి బిడ్డ తుల్జా భవానే స్వయంగా జనగామలో కన్నీరు పెట్టుకుందని, ముత్తిరెడ్డి సంగతి పల్లాకు తెలిస్తే, పల్లా సంగతి మ ముత్తిరెడ్డికి తెలుసని, వీరిద్దరి సంగతి ఫాంహౌజులో ఉండే గడీల దొరకు తెలుసని అన్నారు. ఎత్తుపండ్లోడు ఎప్పుడు చూసినా నవ్వినట్టే ఉంటాడని, పండ్లు ఇంగిలించే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కేసీఆర్ ఈ ప్రాంతంలో తెచ్చి పెట్టాడని, పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వంత

-మిగతా 2లో

తెలంగాణ ప్రభుత్వంలో

# గొల్ల కురుమల అభివృద్ధి

**-60 ఏళ్లలో గొల్ల కురుమలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు**
**-కార్యకర్తలకు కష్టం వస్తే ఆదుకునే బాధ్యత నాది**
**-తండాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే**
**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**పాలకుర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** కురుమలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే గొల్ల కురుమల అభివృద్ధి చెందారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్ లో నియోజకవర్గస్థాయి గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళన ంకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు గొల్ల కురుమలు డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలతో ఒగ్గు కళాకారులు ఘన స్వాగతం పలికారు . ఈ ర్యాలీలో రేలారే రేలా సింగర్ గంగా కనకవ్వలు పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా గొల్ల కురుమలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు గొర్రెలను పంపిణీ చేశారని ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ హయాంలో పాలకుర్తిని అద్భుతంగా తీర్చిదిద్దినట్లు ఆయన చెప్పారు . కార్యకర్తలందరికీ అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో పెన్షన్లు విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలని రైతులను మోసం చేసేందుకు వస్తున్నారని కాంగ్రెస్

-మిగతా 2లో

కాజీపేట బాపూజీ నగర్‌లో బిఆర్ఎస్ బిజెపి నుండి

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**-సాదరంగా ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి**
**-పార్టీ కండువాలు కప్పిన కర్ణాటక వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి దినేష్ గుండురావు**



**కాజీపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** కాజీపేట 47 వ డివిజన్ బాపూజీ నగర్ లో బుధవారం డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ డివిజన్ నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ బిజెపిల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజీపేట బాపూజీ నగర్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్ణాటక మంత్రి దినేష్ గుండు రావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట లో భారీగా కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కొందరు పార్టీలో చేరుతున్న వారిని చదరగొట్టే ప్రయత్నం చేశారని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ ఓటమిని ఒప్పుకోకనే ఒప్పుకున్నట్లు భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్ధాలతో మాయమాటలతో అప్పులు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు కొనుగోలు ద్వారానే గెలవాలని వక్ర బుద్ధిని చూపిస్తున్న టిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే విజయ భాస్కర్ ఆటలు సాగవని ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధమయ్యారని

-మిగతా 2లో

కుట్రలతో వస్తున్న కాంగ్రెస్‌ను

# తరిమికొట్టండి - ఎమ్మెల్యే చల్లా

**-టెక్స్‌టైల్ పార్క్ ద్వారా యువత భవిష్యత్ కు బాటలు వేస్తాం**



**గీసుగొండ, నవంబర్ 15, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఎలా ఇస్తారని ప్రజలు ప్రశ్నించాలి. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, ఆనాడు కరెంట్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని అప్పుడు పరిస్థితి నేటి పరిస్థితి గురించి ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంను ఎడారిగా మార్చింది కాంగ్రెస్ పార్టీని,రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్ అని,

-మిగతా 2లో

## ఎండు గంజాయి కలిగి ఉన్న బ్యాగుతో ఓ వ్యక్తి అరెస్ట్

**-సుమారుగా దాని విలువ 2 లక్షల 37,500**

**-పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ హతిరాం**



**చెన్నారావుపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** నెక్కొండ సీఐ హతిరాం ఆదేశాల మేరకు ఎస్సై తోట మహేందర్ వారి సిబ్బంది అమీన్ పేట గ్రామ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మాదకద్రవ్యాలతో ఉన్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. పోలీస్ అధికారి కథనం ప్రకారం నెక్కొండ నుండి నర్సంపేట వైపు వెళ్తున్న ఒక వ్యక్తి బ్యాగుతో దిగి అనుమానాస్పదంగా తిరుగుతూ వుండగా పోలీసు అతన్ని పట్టుకొని విచారించగా తన పేరు సత్యేంద్ర షాహ్ అని తన బీహార్ కి చెందినవాడిని తను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం నుండి ఎండు గంజాయిని తీసుకువెళ్లి వేరు వేరు ప్రాంతాలలో అమ్ముతానని అన్నాడని. అదే క్రమంలో బుధవారం నెక్కొండ రైల్వే స్టేషన్ లో దిగి నర్సంపేట నుండి వరంగల్ వైపు వెళ్లుచుండగా అమీన్ పేట ప్రాంతంలో అందా ద 9.500కిలోల ఎండు గంజాయిని పట్టుకోవడం జరిగిందని . సుమారుగా దాని విలువ 2,37,500 ఉంటుందని మరియు అట్టి వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు నెక్కొండ సీఐ హథిరాం తెలిపారు. అనంతరం ఇందులో పాల్గొన్న చెన్నారావుపేట పోలీస్ సిబ్బందిని అభినందించారు

## ప్రగతి నగర్ కాలనీ-2లో ప్రచారం చేసిన భవానీ రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 15, మనం న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి ని గెలిపించాలని ప్రగతి నగర్ కాలనీ 2 వ వార్డ్ లో కాలనీ వాసులతో టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి మాట్లాడారు.

### తెలంగాణ ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవనన్ ను

# బాంబులు వేసి కూల్చినా తప్పలేదు

**మొదటి పేజీ తరువాయి...**సోదరికి పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమిని కబ్జా చేశాడని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చౌరస్తాలో అర్ధ నగ్న ప్రదర్శన చేసి పల్లా ఒక కాలకేయుడు, పాపాల భైరవుడని చెప్పాడని అన్నారు. ఇంతటి మోసగాల్లను తీసుకొచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు బుద్ది చెప్పాలని అన్నారు. వాడో వీడో గెలిస్తే ఏమిగాదు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలిస్తే ప్రజల సేవకుడుగా ఉంటాడు, ప్రజా సమస్యలపై కొట్లాడుతాడని, పల్లా రాజేశ్వర్రెడ్డి గెలిస్తే నాపక్కలో ఉండి ఊడిగం చేస్తాడని చెప్పిన కేసీఆర్ కు ప్రాంత ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ ప్రాంతానికి పీజీ కళాశాల తెచ్చేటోడు, చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసేటోడు వద్దు అని నా కాళ్లకాడా ఉండేటోడు కావాలని మొన్నటి సభలో కేసీఆర్ చెప్పాడని అన్నారు. ఈ రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చేసిన గడీల తెలంగాణ కావాలా, ప్రజల తెలంగాణ



కావాలో జనగామ ప్రజల చేతిలో ఈ రాష్ట్ర భవిష్యత్ ఉందని అన్నారు. 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న పొన్నాల లక్ష్మయ్య పార్టీకి రాజీనామ చేస్తే హుటాహుటిన బిల్లా (హరీష్ రావ్) రంగాలు (డ్రామారావ్) వెల్లి పొన్నాల కాల్లు మొక్కి పార్టీలోకి ఆహ్వానించారుకాని, నోటిఫికేషన్లకే పరిమితమై పరీక్షలు వాయిదా పడుతున్నాయని ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే వాల్ల కుటుంబాన్ని పరమార్శించే సోయి లేని బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని అన్నారు. పోరాటానికి ప్రతీకలైన పౌరుషానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపి జిల్లాను సాదించుకున్న పోరాటాల బిడ్డలారా పోరాటాల వైపు ఉంటారా... మనుసులను మత్తులో ఉంచి తెలంగాణను ఆగంచేసిన వారి వైపు ఉంటారా అని అన్నారు. దొరల గడీల ముందు ఉండే పల్లా రాజేశ్వర్ రెడ్డి కావాలా ఉద్యమా కొన్ని ఉవ్వెత్తున లేపిన ప్రాంత ప్రతాప్ రెడ్డి కావాలా మీరే తేల్చాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వదిలీ కేసీఆర్ తమ ఆస్తులను మాత్రం వేల ఎకరాలు సంపాదించుకున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలో వెలుగులు నింపేందుకు యువ వికాసం పేరిట 5 లక్షల రూపాయలను బ్యాంక్ గ్యారంట్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు

**మొగుళ్లపల్లి, నవంబర్ 15, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మితే మోసపోతారనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. బుధవారం మొగుళ్ళపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్..సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని మమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆయన విలేకరులనుద్దేశించి మాట్లాడారు. మునుపెన్నడూ లేని విధంగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన



ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని, భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర వెంకట రమణారెడ్డినే గెలవబోతున్నారన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మొగుళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించడానికి వెళ్లిన జనం నీరాజనం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఆర్ కార్యకర్తలంతా గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కొరకు ఉత్సాహంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, జడ్పిటిసి జోరుక సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్, నవంబర్ 15, మనం న్యూస్ :** ఎన్నికల వేళ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పెట్రో కార్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రో కార్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెట్రో కార్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెట్రో కార్ సిబ్బంది తమకు అప్పగించిన పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో సిబ్బంది డేగ కన్నుతో తమ పరిసరాలను పరిశీలించాల్సి వుంటుందని, పెట్రోలింగ్ నిర్వహించే వేళ పెట్రో సిబ్బంది ముందస్తు సమచారాన్ని సేకరించడం అవసరమని, తద్వారా శాంతి భద్రతలను పరిరక్షించడం మరింత సులభతరమవుతుందని, పెట్రో కార్ సిబ్బంది తమ విధి నిర్వహణ సమయంలో మొబైల్ వినియోగాన్ని తగ్గించాల్సి వుంటుందని, అలాగే అత్యవసర సమయాల్లో వినియోగించే వీలుగా పెట్రోలింగ్ నిర్వహించే వేళ అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసరమయిన వస్తువులతో ప్రథమ చికిత్స బాక్స్‌ను కారులో ఎర్పాటు చేసుకోవాలని, పెట్రో సిబ్బంది తమ వ్యక్తిగత భద్రతతో దృష్టిలో వుంచుకోని విధులు నిర్వహించాలని, రాష్ట్రంలో వరంగల్ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు వుందని దానికి తగ్గట్లుగా ఎలాంటి సంఘటన జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో సిబ్బంది విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి సురేష్ కుమార్, ఎసిపి లు జితేందర్ రెడ్డి, రమేష్ కుమార్, జనార్ధన్ రెడ్డి, సురేందర్, ఆర్ఐ శ్రీధర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్, బిజెపిల అడ్రస్ గల్లంతే

**-చల్లా ధర్మారెడ్డి..**



**గీసుగొండ, నవంబర్ 15, మనం న్యూస్ :** డిసెంబర్ మూడు తర్వాత తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీల అడ్రస్ గల్లంతు అవ్వడం ఖాయమని పరకాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ చేసిన పనులు మన కండ్ల ముందు కనిపిస్తున్నాయి. నేడు ఒక్క ఛాన్స్ అని అడుగుతున్న కాంగ్రెస్ పార్టీ 60 ఎండ్లు అధికారంలో ఉన్నది. దశాబ్దాల కాలం పాటు అధికారంలో ఉండి ఏమిచేయాలి కాంగ్రెస్ ఇప్పుడేదో చేస్తామంటే ప్రగల్బాలు పలికితే నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. తెలంగాణలో తేలిపోయిన పార్టీ బిజెపి, ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంది బిజెపి పార్టీనేనన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రత్యేక హెూదా దురుద్దేశంతోనే ఆపేసారన్నారు. జన్ ధన్ ఖాతాలు తెరవండి నల్ల ధనం తెచ్చి ధన్ ధన్ బ్యాంకు ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్త అన్న మోదీ ఎడపోయిండో బిజెపి వాళ్ళు ఓట్లకొస్తే అడగాలన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రజల గుండె నిండా గులాబీ జెండా ఉన్నదని అన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**-మృతిపై అనుమానంతో తల్లి ఫిర్యాదు**



**బచ్చన్నపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** చింత చెట్టుకు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వ ం ౦ డ ల ం లో ని నారాయణపురం గ్రామ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వొద్ది దుర్గేష్ (22) గత కొద్ది రోజులుగా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసే వాడని, మంగళవారం రాత్రి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడం జరిగిందని, ఉదయం నారాయణపురం గ్రామ రైతు తన వ్యవసాయ భావి వద్దకు వెళ్లగా చింత చెట్టుకు వేలాడబడిన యువకుడి శవం ఉండడం గమనించి సమాచారం వాట్సాప్ గ్రూప్ లో పెట్టడంతో మృతుడి బాబాయ్, తల్లి వెళ్లి చూడడం జరిగిందన్నారు. మృతుడికి తండ్రి 14 ఏళ్ల క్రితం చనిపోగా, తల్లి వద్దె భాగ్య, ఒక్కసోదరుడు. ఇద్దరు సోదరి మణులు ఉన్నారు. కాగా జరిగిన సంఘటనపై మృతుడి తల్లి వొద్ది భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కంకల సతీష్ కుమార్ కేసు దర్యాప్తు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

**-ఇంటింటా ప్రచారం చేస్తున్న పార్టీ అధ్యక్షుడు**



**వర్ధన్నపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలంలోని, చెన్నారం గ్రామములో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య దళిత కాలనీ లో పర్యటించిఎస్సీ కాలనీ లో ఉన్న కుల పెద్దమనుషులను మహిళలను కూర్చోబెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఆర్ నాగరాజు గారి చేతి గుర్తుకు ఓటు వేసే గెలిపించి సోనియా గాంధీ కి భహుమతిగా ఇవ్వాలని వేడుకుంటు ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ 2014లో ఒక్క మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచారు ఆయా మేనిఫెస్టో కాకుండా తేదీ 30-04-2014 లో ఆరూరి రమేష్ కూడా వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలకు 40 అంశాలపై ప్రత్యేకమైన మేనిఫెస్టోను రిలీజ్ చేయడం జరిగింది. మేనిఫెస్టో లోని కొన్ని అంశాలను ప్రజలకు తెలియపరుస్తున్న, నాణ్యమైన ఎరువులు, విత్తనాల కొరత లేకుండా సబ్సిడీ పై రైతులకు సకాలములో అందేటట్లు చేస్తానని చెప్పినారు ఎక్కడ చేసిండు ? వికలాంగుల జీవనాన్ని మెరుగు పర్చుటకు అవసరమైన నిధులను కార్పొరేషన్ నుండి ఇప్పిస్తానని హామీ ఇచ్చవు ఎందుకు చేయలేదు?ప్రతి మండల కేంద్రము లో స్టేడియం ఏరుపాటు ఏమైంది ? ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతిని, ఉద్యోగం వచ్చే వరకు కృషి చేస్తనన్నవు కృషి ఏమైంది నియోజకవర్గ మేనిఫెస్టో ప్రకటించిన విధంగా ఎందుకు చేయలేదు ? నియోజక వర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని దళిత కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం కెఆర్ నాగరాజు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, టౌన్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు చేరిపెల్లి బాబు, మండల నాయకులు దుపెల్లి రమేష్, చెన్నారం ఎస్సీ కులస్థులు మండల ప్రధాన కార్యదర్శి బర్ల సహదేవ్, జన్ను రాధమ్మ, తుళ్ళ నర్సమ్మ, బర్ల ప్రమీల, బర్ల కల్యాణి, బర్ల అఖిల రాని, కలకోట దేవేందర్, కట్ట వెంకన్న, బర్ల విజయ, బర్ల కోటి, తుళ్ల భాస్కర్, తూళ్ల బాబు, కట్ట సుధాకర్, జన్ను రాజు, జన్ను కిష్టయ్య, తూళ్ళ చేరాలు, జన్ను చేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల-కురుమలను మభ్యపెడుతున్న దయాకర్ రావు

**-కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించండి**



**పాలకుర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** గొల్ల, కురుమల ప్రజా ఆశీర్వాద సభతో గొల్ల కురుమలను మభ్యపెడుతూ మోసం చేస్తున్న దయాకర్ రావు అని నియోజకవర్గ గొల్ల కురుమ సంఘం నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బైక్ అని ఐలేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన గొల్ల కురుమల సభ పూర్తిగా మోసం అని ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ గొల్ల కురుమ కేవలం డబ్బులు, మద్యం అందించి కూలీలతో సభ నిర్వహించారు తప్ప గొల్ల కురుమల సహకారం బిఆర్ఎస్ పార్టీకి, దయాకర్ రావుకు న్యాయం చేయాలన్నది ఎంత మాత్రం లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టే గొల్ల కురుమలను కూడా దయాకర్ రావు మోసం చేసాడని, ఒక్కొక్కరితో వేల రూపాయల డీడీ లు కట్టించుకుని ఇప్పటికీ గొర్లు ఇవ్వకుండా మోసం చేసాడని అన్నారు. ఇదే విధంగా దళితులను, విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ ప్రభుత్వం నిలువెల్లా మోసం చేసిందని అన్నారు. గొల్ల కురుమ సామాజికవర్గ ప్రజలందరూ ఎర్రబెల్లిని ఓడించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాదవ సంఘం నాయకులు సంగి వెంకన్న, సరేంద్ర వెంకన్న, మాజీ సర్పంచ్ మజ్జిగ శ్రీశైలం మోహన్ రాజ్, కొమురయ్య , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




**కాటారం, నవంబర్ 15, మనం న్యూస్ :** కాటారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ మండల పరిషత్ కాటారం ఆవరణలో బుధవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ఓటు హక్కు కలిగి ఉన్న యువతీ యువకులు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటు హక్కు పవిత్రమైనది పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుం దన్నారు అనంతరం ఉద్యోగులందరూ మానవహారంగా ఏర్పడి ఓటు హక్కువినియోగించుకొంటామని ప్రతిజ్ఞ చేసారు. కాటారం హైస్కూల్ నందు పిల్లలు, టీచర్లతో ఓటర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారితో ఓటర్ ప్రతిజ్ఞ చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు షకీల్ అహమ్మద్, టీచర్లు పరం సింగ్, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఎండి షేగిర్ ఖాన్, పిల్లలు అలాగే మండల పరిషత్ కార్యాలయ అవరణంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శంకర్ నాయక్, మండల పంచాయతీ అధికారి ఉపేంద్రయ్య, ఉపాధి హామీ ఏపిఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, అర్ విద్యా నాథ్, సీనియర్ నాయకులు ఎస్ రవి శంకర్, టైపిస్ట్, నాలుగో తరగతి సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి బేషరతుగా ఇందిరకు క్షమాపణ చెప్పాలి

**-20 న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సభను అడ్డుకుంటాం**

**-స్టేషన్గన్పూర్ జడ్పిటిసి మారపాక రవి**



**స్టేషన్ గన్‌పూర్, నవంబర్ 15, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఈఆర్‌ఎల్ గార్డెన్ లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరపై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాయి విగ్రహం వద్ద నిరసన తెలియ జేస్తూ వెంటనే కడియం శ్రీహరి క్షమా పణ చెప్పాలని లేకుంటే నవంబర్ 20 వ తేదీన ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర శేఖర రావు సభను అడ్డుకుంటామని జడ్పిటిసి మారపాక రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఒక మహిళ కాంగ్రెస్ పార్టీలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో అభ్యర్థిగా నిలబడి ప్రచారం చేసుకుం టుంటే ఆమె పైన ఒక మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అనుచిత వ్యాఖ్యలను చేయడంపై తీవ్రంగా అభ్యం తరం తెలియజేస్తున్నామని తప్పకుండా ఆమెకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. స్థానికేతరుడైన కడియం శ్రీహరి ఇక్కడికి వచ్చి రాజకీయం చేయడం ఏమిటి పక్క నియోజకవర్గంలో వర్ధన్నపేటలోని దమ్ము ధైర్యం చూసుకోవాలని తప్ప ఇక్కడ ఒక మహిళ పైన అనుచిత వాక్యాలు చేయడం సమంజసం కాదని అహంకారపూరితమైన వ్యాఖ్యలను చేయడం మహిళా లోకం కూడా తీవ్రంగా ఖండిస్తున్నదని తప్పకుండా నిన్ను ఓడిస్తాం ఓటమి భయంతోటే ఇలాంటి అనుచిత పదాలను వాడుతున్నావని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తప్పకుండా రేపటిలోగా నువ్వు క్షమాపణ చెప్పకుండా మీ రాష్ట్ర ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీటీసీ దయాకర్, పద్మ, గ్రామ శాఖ అధ్యక్షులు కోటి, వెంకటయ్య పాపయ్య, లతోపాటు పలువురు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా వరల్డ్ ఆక్యూపంక్చర్ డే (డబ్ల్యూఏడి) సెలబ్రేషన్స్

**-ఆక్యుపంక్చర్ మెగా హెల్త్ క్యాంపునకు ప్రజల నుంచి విశేష స్పందన**



**హనుమకొండ, నవంబర్ 15, మనం న్యూస్ :** నేడు హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ రిజిష్టర్డ్ నెంబర్ 411/2012, సంయుక్త సహకారముతో ప్రపంచ ఆక్యుపంక్చర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్యుపంక్చర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ భారత్ (ఏఎస్‌పిఏ), తెలంగాణ ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెషర్ థెరపిస్ట్ అసోసియేషన్ (టాటా) రిజిష్టర్డ్ నెంబర్ 226/2019, అనుబంధం తో డాక్టర్ అనిల్ కుమార్ తెంబరేణి ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ అవగాహన, మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఇట్టి క్యాంప్ నందు వైస్ ప్రెసిడెంట్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ తెంబరేణి ఏఎస్‌పిఏ భారత్, టాటా డాక్టర్ ఇంగ్లే కృష్ణ, జాయింట్ సెక్రటరీ అస్ప భారత్, టాటా, డాక్టర్ సంఘాల రవీందర్, ప్రెసిడెంట్ (టాటా), డా జగదీశ్వరి, ఆక్యూపంక్చర్ హీలర్స్ ఎం సురేందర్, వి కుమార్, ఏ మనోజ్ కుమార్, ఎండి ఇబ్రహీం, జి శ్రీధర్,ఎం స్వప్న, బి దుర్గ ప్రసాద్, ఎండి అన్వర్ పాషా, బి దేవేందర్, బి గౌతమి, ఎల్ వెంకన్న, పి రవికుమార్, పి సుమలత, ఎం ప్రభాకర్, రాము, బన్నీ, తదితరులు థెరపిస్ట్ లు పాల్గొన్నారు. ఫ్రీ క్యాంపు లో 500 మందికి పైగా ఉచితంగా ఆక్యూపంక్చర్, ఆక్యూప్రెజర్ ట్రీట్మెంట్ తో ప్రజలకు నొప్పులు వెంటనే తగ్గించారు. 3000 పైగా ప్రజలకు ఈ వైద్యం పై అవగాహనా కలిగించారు.

# బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**హసన్‌పర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలోకి బిజెపి నుండి వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు అభ్యర్థి కేఆర్ నాగరాజ్ సమక్షంలో బుధవారం భారీగా చేరికలు జరిగాయి. హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి బిజెపి సీనియర్ నాయకుడు మాల మహానాడు అధ్యక్షులు పోతరాజు ప్రభాకర్ ఆధ్వర్యంలో 30 మందితో బుధవారం కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాల మహానాడు ఉపాధ్యక్షులు పోతరాజు మల్లికార్జున్, కార్యదర్శి పోతరాజు రమేష్, సెక్రటరీ మదన్మోహన్, పోతరాజు కుమారస్వామి, జెట్టి రవీందర్, పోతరాజు స్వప్న, కర్రెరమ, లక్ష్మి, గరిగె సాంబలక్ష్మి, పోతరాజు మాధవి, కాంధారి పవన్, పోతరాజు రాజేందర్, పోతరాజు అంబేద్కర్, కనకం పద్మ, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోతురాజు ప్రభాకర్ గతంలో జెడ్పిటిసి గా పనిచేశారు. భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. భారతీయ జనతా పార్టీ నుండి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కోసం గట్టిగానే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోతురాజు ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ఐసి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రామరాజు, హసన్ పర్తి మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్,జే రవీందర్, కాపర్తి కిరణ్, తాళ్ల మధు , బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిన జనాలు



**బచ్చన్నపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** బుధవారం జనగామలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు బచ్చన్నపేట నుండి అశేష జనం తరలినట్లు మండల అధ్యక్షులు వంచ వెంకరెడ్డి, నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, నిదిగొండ శ్రీనివాస్ లు తెలిపారు. ఈ నెల 30 న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి గెలుపు కొరకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎనుమల రేవంత్ రెడ్డి విచ్చేసి ప్రశాంగించే కాంగ్రెస్ విజయభేరి సభకు బచ్చన్నపేట నుండి అశేష జనం తరలినట్లు తెలిపారు. దాచేపల్లి నర్సింగ రావు, దాచేపల్లి రాజయ్య, వేణు, కర్ణాకర్, ఆటో రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టి గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు వేల సంఖ్యలో తరలినట్లు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి.. కళాకారుల ప్రదర్శన




**లింగాల ఘనపురం, నవంబర్ 15, మనం న్యూస్ :** స్వచ్ఛమైన స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఊరూర సారధి కళాకారుల అవగాహన ప్రదర్శన నిర్వహిస్తున్నారు. బుధవారం లింగాల గణపురం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ బిఎల్ఓ పర్యావేక్షనలో వందశాతం ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగం, అమ్మలాంటి ఓటును మధ్యానికి, డబ్బులకు ప్రలోబాలకు గురికాకుండా స్వచ్ఛమైన ఓటును స్వేచ్ఛగా వేసుకోవాలని సారధి కళాకారులు మాటలు పాటల ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు బానోత్ గణేష్, గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కేమిడి కనకరాజు, కారుపోతుల సోమయ్య, బిజ్జురి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న, సల్ల మమత, రంజాన్ బి తదితరులు పాల్గొన్నారు.

## మలహర్లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ



**మల్హర్, నవంబర్ 15, మనం న్యూస్ :** మండలంలోని పెద్దతుండ్ల లో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరడం జరిగింది. కాబోయే ఎమ్మెల్యే పుట్ట మధు సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యానీ రాజమౌళి నాయకులు జక్కుల మహేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు పొలం శ్రీనివాస్ బియ్యని సాయి పొలం చిన్నయ్య చంద్రయ్య బొడ్డు లక్ష్మయ్య మందరపు మహేష్ పెరుమండ్ల సరోజన వాల కిషన్ రావు రాకేష్ గాదె రాజు మందపల్లి రాజు కస్తూరి రామయ్య ఎర్రయ్య మందారపు పోచయ్య తోపాటు పెద్దతుండ్ల గ్రామం నుండి 20 మంది బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.

### కిట్స్ వరంగల్ సెంట్రల్ లైబ్రరీలో

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం







**హసన్‌పర్తి, నవంబర్ 14, మనం న్యూస్ :** సెంట్రల్ లైబ్రరీ, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ డబ్ల్యు), 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 2023 నవంబర్ 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకోనున్నారు. సెంట్రల్ లైబ్రరీ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, డీన్, అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె వేణుమాధవ్ సంయుక్తంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా లైబ్రరీ సమాచార బ్రోచర్‌ను విడుదల చేశారు.డిజిటల్ లైబ్రరీలో 1000 సరికొత్త శీర్షికలు, 9000 డిజిటల్ జర్నల్స్‌తో పుస్తక ప్రదర్శనను అధ్యాపకులు, విద్యార్థులు నిర్వహించనున్నారు. మాజీ రాజ్యసభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణ రెడ్డి సెంట్రల్ లైబ్రరీ సిబ్బందికి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం, వ్యక్తిగత ఎదుగుదల, సాధికారత, విద్యార్థుల చైతన్యాన్ని పెంపొందించే అమూల్యమైన సంస్థలు. లైబ్రరీ వనరుల సంపదకు ప్రాప్తిని అందిస్తుంది, పఠన ప్రేమను పెంపొందిస్తుంది, జీవితకాల అభ్యాస అవకాశాలను అందిస్తుంది, సంస్థ అందిస్తున్న సెంట్రల్ లైబ్రరీ సౌకర్యాల వినియోగంపై విద్యార్థులు దృష్టి సారించాలని కోరారు. తాజా సాంకేతిక డొమైన్ లపై జ్ఞానాన్ని నవీకరించడానికి లైబ్రరీలో ఎక్కువ సమయం గడపడం చాలా ముఖ్యం, ఐఐఆర్ ఈ సంస్కృతిని పెంపొందించడానికి, లైవ్ ప్రాజెక్ట్‌ను రూపొందించడానికి విద్యార్థి సంఘం ప్రయోజనం కోసం మేము ఇ-వనరుల కోసం రిమోట్ యాక్సెస్‌ను కూడా ప్రవేశపెట్టామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ , 16115 శీర్షికలు, బ్యాక్‌వాల్యూమ్‌లు ఉన్నాయని, 6022 ఇ-పుస్తకాలు, ఏఐసిటిఈ తప్పనిసరి జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా 50866 ఆన్‌లైన్ జర్నల్స్ తో 84575 పుస్తకాలు అత్యాధునిక లైబ్రరీ సౌకర్యాలను మా యాజమాన్యం కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్, అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె వేణుమాధవ్, లైబ్రేరియన్ కె ఇంద్రసేనా రెడ్డి, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎం శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి ప్రభాకరా చారి, ఎం నిరంజన్ (అసిస్టెంట్ లైబ్రేరియన్), లైబ్రరీ సిబ్బంది, ప్రిన్సిపల్ ఆఫీస్ సూపరింటెండెంట్లు ఎస్ సతీష్, జి రవీందర్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జిగా బందెల రాజభద్రయ్య



**హసన్‌పర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా బందెల రాజభద్రయ్యను నియమించారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గె, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర చైర్మన్ నగరగిరి ప్రీతం బుధవారం బందెల రాజభద్రయ్యకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా బందెల రాజభద్రయ్య మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉందని క్షేత్రస్థాయిలో నాయకులను కార్యకర్తలను కలిసి పార్టీని అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు . ఏఐసిసి అధినాయకురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లో గడపగడపకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు .తన నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, రాష్ట్ర చైర్మన్ నగరగిరి ప్రీతం, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రాజనర్సింహ, వేం నరేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందూరు పూర్ణచందర్ ,ఏనుగు కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా





### -ప్రజల కష్టసుఖాల్లో తోడుంటా

### -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

**రఘునాథ్‌పల్లి, నవంబర్ 15, మనం న్యూస్ :** మండలంలోని యపలగడ్డ తండ, కుసుంబాయి తండా, మంగలి బండ తాండ, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తాండ, జిబి తాండ, అయ్యవారి గూడెం, కూర్చపల్లి, కోమల్ల గ్రామాలలో ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ...తండాలను మరింత తీర్చిదిద్దుకునే రీతిలో సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లడం తన లక్ష్యమని అయన అన్నారు. మీరు ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అర్హులైన అందరికీ గృహలక్ష్మి ద్వారా ఇళ్లను మంజూరు చేస్తానన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రాగానే గిరిజన బంధు పథకం అమలు అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 24 గంటల కరెంటు ఇచ్చిన ఏకైక రాష్ట్రం ఈ దేశంలో తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్నారు, రైతులకు ఐదు లక్షల రైతు బీమా, రైతుకు పెట్టుబడి సాయంగా రైతుబంధు, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ ఐకెపి సెంటర్లు దేశంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్) రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్య, హుస్సేన్ నాయక్, మల్కాపురం లక్ష్మయ్య, చెంచు రమేష్, శెట్టి మాధవరావు,బిర్రు మధు,గూడ కిరణ్ మహిళా నాయకులు సునీత, మాజీ ఎంపీపీ అనిత, మండల యువజన నాయకులు దుబ్బాక హరీష్ గౌడ్, ముప్పట్ల అశోక్, ఎడ్ల బాలరాజు, మల్కాపురం అన్వేష్ గౌడు లెనిన్, శత్రాశి నరేష్ ప్రశాంత్, గ్రామలా సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో రైతులు అయోమయం

### -ఎంటియు 12 24 మంగళ సీడ్స్




**నర్సంపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల శ్రీబాలాజీ ఫర్టిలైజర్ డిపో ముందు ఎంటియు 12 24 నకిలీ కల్తీ విత్తనాలు పంపిణీ చేసి నష్టం చేకూర్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెల్లితే చేన్నారావుపేట మండలం తిమ్మరాయనుపాడు, ద్వారకపేట గ్రామాల రైతులు నర్సంపేట పట్టణంలో గల బాలాజీ ఫర్టిలైజర్ డిపో నుండి ఎంటియు 1224 వరి విత్తనాలను కొనుగోలు చేశామని తెలిపినారు. సుమారు 40 ఎకరాలకు సరిపోయే విత్తనాలను తీసుకువెళ్లి నాటు వేయగా వరి ఏపుగా పెరిగి కొంత భాగం పాలు పోసుకుని కంకి అవడం జరిగిందన్నారు. అదే పొలంలో కొంత భాగం వరి పాలు పోసుకోక తాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి అంత పూర్తయి పంట దిగుబడి వస్తుందనుకుంటే కంకి తాలు అవడం నష్టానికి చేకూర్చిందని అన్నారు. నకిలీ కల్తీ విత్తనాలు ఇవ్వడమే మాకు నష్టం జరిగిందని తెలియజేశారు. పట్టణంలో బాలాజీ ఫర్టిలైజర్ డిపో యజమాని పై చర్య తీసుకుని నష్టం కలిగిన రైతులకు ఎకరానికి 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రవి సమ్మి, నవీన్, అమర్ , బాలస్వామి, తమ్మి ఈర్య, బాలు, లచ్చిరాం, సేవియా స్వర్ణ కుమారి తోపాటు పలువురు రైతులు నష్ట పోయామని తెలియజేశారు.

# మండలంలో భారీగా జీరో మద్యం అమ్మకాలు

- చాప కింద నీరు ల సాగుతున్న మద్యం అమ్మకాలు
- జీరో మద్యంతో ప్రాణాలకే ముప్పు
- అసెంబ్లీ ఎన్నికలె వైన్ ,బార్ షాప్ యజమానుల టార్గెట్
- అటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ

**హసన్‌పర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ వైన్ షాప్ లలో జోరుగా జీరో మద్యం అమ్మకాలు ఆయా వైన్, బార్ షాప్ యజమానులు కొనసాగిస్తున్నట్లు జోరుగా బాహటం గానే చర్చించుకుంటున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1 డివిజన్ 65వ డివిజన్ 66 డివిజన్ భీమారంలోని బార్ షాప్ బ్రాండీ షాపులలో విచ్చలవిడిగా జీరో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని మద్యం ప్రియులు ఆయా షాప్ లో దగ్గరలోనే జోరుగా చర్చించుకుం టున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వాతావరణం మొదలైనప్పటి నుండి ఎన్నికల వేడిలో భాగంగా జీరో మద్యం అమ్మకాలు కొనసాగుతాయి. ప్రభు త్వము అసెంబ్లీ ఎన్నికలవేళ పాత వైన్ షాప్ యజమానులకు రెండు నెలలు అదనంగా పెంచారు. ఇదే అదనగా చూసుకొని ఆయా బార్, వైన్ షాప్ యజమానులు విచ్చలవిడిగా జీరో మద్యం అమ్మకాలు చేస్తు కోట్ల రూపా యలు సంపాదిస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. జీరో మద్యంతో పాటు ఆయా షాప్ లలో విలువైన బ్రాండ్ కొనుగోలు చేస్తే అందులోని రుచి మారిపోతుందని పలువురు బాహటం గానే వాపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ అందరూ హడావిడిగా ఉంటారని ఎవరు అడుగుతారులే అనుకొని వైన్ షాప్ యజమానులు గుట్టు చెప్పు కాకుండా దందాను వారు కానిచ్చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఏ రోజా ఆయా వైన్ ,బార్ షాపులను తనిఖీ చేసిన దాఖలాలు లేవని పలువురు వాపోతున్నారు. అసలు ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అనేది ఒకటుందా అని వారు బాహటంగానే విమర్శిస్తున్నారు. ఈ జీరో మద్యంతో మద్యం ప్రియుల ఆరోగ్యాలతో వైన్ , బార్ షాప్ యజమానులు చిలకటమాడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# బచ్చన్నపేట మండలంలో సీపీఎం అభ్యర్థి ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** నిత్యం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ జనగామ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని కోరుతూ బచ్చన్నపేట మండలం లో ప్రచారం నిర్వహించారు. బుధవారం రోజున మండలం లోని సాల్వాపూర్ లింగంపల్లి పడమటి కేశవపురం కొన్ని ఇటుకలపల్లి బచ్చన్నపేట గోపాల్ నగర్ గ్రామాలలో అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలకు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అధ్యక్షత వహించగా సిపిఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు జనగామ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, ప్రజా సమస్యల పరిష్కారం చేయకుండా నియోజకవర్గాన్ని అత్యంత వెనుకబాటుకు గురి చేశారని అన్నారు. గత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ ప్రాంతంలో భూ కబ్జాలు చేస్తూ పేదల భూములను ఆక్రమిస్తూ పేరు తెచ్చుకున్నారన్నారు ప్రస్తుతం టిఆర్ఎస్ అభ్యర్థి కోట్లకు పడగెత్తి కోట్ల రూపాయలను కుమ్మరించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రయత్నాలకు జనగామ ప్రజలు లొంగిపోరన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి పోటీ చేస్తున్నవారు ఎవరూ జనగామ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై పోరాడిన వారు కాదని కేవలం ఓట్ల కోసమే వచ్చి ధన బలంతో ఓట్లు కొని గెలవాలని చూస్తున్నారని అలాంటి వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీని గెలిపించడం ద్వారా శాసనసభకు ప్రశ్నించే గొంతుకను పంపించాలని అప్పుడు నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో సహితం అలిపెరుగని పోరాటం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కమిటీ సభ్యులు బండకింది బాల్ నారాయణ రామగళ్ళ అశోక్ అన్యా బోయిన రాజు తాడూరి వెంకటవ్వ పొన్నాల రాజవ్వ,అన్య బోయిన రాములు చొక్కామ్ సులోచన బుర్రి సుధాకర్ తాడెం రాములు బలేనంగాల బాల రాములు కంత్రి ఐలయ్య మణి ఇంజ ఎల్లయ్య ఈమ్మడి బుచ్చిరెడ్డి నర్సింలు యకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పకుంటే హరిగోస పడతాం...!

-బిఎస్పి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్...

-ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలి

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**చెన్నారావుపేట, నవంబర్ 15, మనం న్యూస్ :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అబద్దాలకోరు కెసీఆర్ కు తగిన బుద్ధి చెప్పకుంటే అరిగోస పడతామని బిఎస్పి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండలంలోని జల్లి, ఎల్లయ్య గూడెం, పాపయ్యపేట, చెరువుకొమ్ము తండ, పుల్లయ్యబోడు తండ గ్రామాలలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కెసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. అంతేకాక కెసిఆర్ ఎక్కడికక్కడ దోచుకుని తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు రైతుబంధు రాకుండా అడ్డుకుంటున్నాడని, మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలలో ప్రజలు త్రాగడం లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని ఇప్పటివరకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టించలేదని విమర్శించారు. గృహలక్ష్మి పేరు మీద ఇల్లు లేని మహిళా సోదరులకు ఇప్పటివరకు ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ,కొత్త రేషన్ కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదని ,విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఇవాళ ప్రాజెక్టుల పేరుతో కమిషన్లు తీసుకొని నాణ్యతలేని పనులు చేయిస్తే అవి కూలిపోతున్నాయని అంటే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్థమవు తుందన్నారు. మళ్లీ ఓట్ల పేరుతో ప్రజల ను మోసం చేయడానికి గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు తిరుగుతున్నారని ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ నుండి ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించా లని ఆయన అభ్యర్థించారు. ప్రజలు ఆశీ ర్వదించి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిపిస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కోరారు.

# స్టేషన్ ఘన్పూర్‌లో నామినేషన్ల ఉపసంహరణ

-నలుగురు అభ్యర్థులు విత్‌డ్రా

-19 మంది అభ్యర్థులు బరిలో

**స్టేషన్ గన్‌పూర్, నవంబర్ 15, మనం న్యూస్ :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా స్టేషన్ గన్‌పూర్ నియోజకవర్గం నామినేషన్ల విరమణ కార్యక్రమంలో నలుగురు అభ్యర్థులు బుధవారం విరమించుకోగా 19 మంది అభ్యర్థులు మిగిలారు. విరమించుకున్న అభ్యర్థులు ముంద్రాతి మౌనిక, ఎడ్ల వినయ్ కుమార్, జిలకర విజయరాజ్, మారపాక రమేష్ ఉన్నారు. 23 అభ్యర్థులకు గాను 4 మంది అభ్యర్థులు విత్‌డ్రా అయ్యారు 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. దీంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్టేషన్ గణపురం ఆధికారులు ఊపిరి పీల్చుకున్నారు వీరికి ఎన్నికల గుర్తులు కేటాయించి వారు బరిలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి మాట్లాడుతూ సక్రమంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు తమ తమ విధులను నిర్వహించారని ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బందులు కలగలేదని ఎన్నికలు సజావుగా జరగాలంటే ఇలాగే అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనికి ఆయా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సహకరించాలని వారు తెలిపారు

# బిఎస్ఎఫ్ విడిది కేంద్రాన్ని సందర్శించిన డిసిపి సీతారాం



**పాలకుర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** మండలం లోని సోమేశ్వర కళ్యాణ మండపంలో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ విడిది చేస్తున్న సోమేశ్వర కళ్యాణ మండపం ను జనగామ డిసిపి సీతారాం సందర్శించినారు. బిఎస్ఎఫ్ ఆఫీసర్లను, సిబ్బందిని కలుసుకొని వారి యొక్క యోగక్షేమం తెలుసుకొన్నారు. వారికి ఎలాంటి సమస్యలు లోటుపాట్లు ఉన్న పరిష్కరించవలసిందిగా స్థానిక పోలీస్ వారికి తెలియజేస్తూ వారిని ప్రస్తుతం ఎలక్షన్లకు సంబంధించి విధులను నిర్వహించేటప్పుడు స్థానిక పోలీసులకు శాఖ సహకారాలు అందిస్తూ సమస్యాత్మక ప్రాంతాలలో గస్తీ చేస్తూ స్టాటిక్ సర్వలెన్స్ టీం లలో, ఈవీఎం స్టోర్ రూంలలో, ఆర్ వో ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎప్పుడు అలర్ట్ గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బిపిన్ జస్వాల్, పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, పాలకుర్తి ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలో ఆదరణ పొందుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య

**వెంకటాపురం నూగూరు, నవంబర్ 15, మనం న్యూస్ :** వెంకటాపురం మండలంలోని కొత్త గుంపు, తిప్పాపురం, కలిపాక, పెంకవాగు ,ముత్తారం, సీతారాంపురం, రామచంద్రాపురం, గ్రామాలలో బుధవారం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ గతంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గిరిజన గ్రామాలలో ఏమి అభివృద్ధి చేయలేదని అన్నారు .అంతేకాకుండా ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలన చేసిన గిరిజన గ్రామాలు ఇంకా అభివృద్ధి కాలేదని అన్నారు. ఈసారి సిపిఎం పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే గిరిజన , గిరిజనేతరుల పక్షాన అసెంబ్లీలో మీ సమస్యలను లేవనెత్తి గిరిజన గిరిజనేతరుల సమస్యలను పరిష్కరించడంలో, గ్రామాలకు నిధులు రాబట్టుటలో కృషిచేసి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తానని అన్నారు. అంతేకాకుండా గతంలో సిపిఎం పార్టీ ఎమ్మెల్యేలు అయినా కుంజా .బొజ్జి , సున్నం రాజయ్య వారి వారసుడిగా నేను వచ్చానని, వారి అడుగుజాడల్లో నడుస్తూ అన్ని గ్రామాల్లో అన్ని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. మరియు నేను ఈ 20 సంవత్సరాల నుంచి ఈ భద్రాచలం నియోజకవర్గం లో అనేక ఉద్యమాలు చేశానని, పోలవరం కట్టొద్దని ఉద్యమాలు చేశానని అందుకని నాకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 27 వ డివిజన్‌లో ప్రచారం చేసిన కొండా సురేఖ



**వరంగల్ టౌన్, నవంబర్ 15, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 27 వ డివిజన్ లోని కూరగాయల మార్కెట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ బుధవారం ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబల్లి దయాకర్ రావు కు గౌడ సంఘం పూర్తి మద్దతు

### -రాష్ట్ర సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు



**పాలకుర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం గౌడ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం సమావేశంలో పల్లె లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూ గౌడ్ల కోసం బిఆర్ఎస్ పార్టీ చాలా మేలు చేసిందని, ప్రతి సంవత్సరాం 20 కోట్ల రెంటాల్స్ మాఫీ చేసారన్నారు. 103 కల్లు సొసైటీలు ఉన్నాయని, వైన్స్ లో షాపులకు15 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. తెలంగాణలో ఉన్న గౌడ్ల పూర్తి స్థాయిలో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు, గట్టు రమేష్, ఏకాంతం, విద్యాసాగర్, వెంకన్న, అంజయ్య, సూరజ్, మూల వెంకటేశ్వర్లు, కమ్మగాని పరమేశ్వర్, గిరగాని సమ్మయ్య, గిలకత్తుల సోమశేఖర్, కమ్మగాని నాగన్న, పోషల వెంకన్న, కారుపోతుల వేణు, కమ్మగాని వెంకటేష్, కుమారస్వామి, అంబటి స్వరూప గౌడ సంఘం నాయకులుపాల్గొన్నారు.

## నేతకాని కులస్థుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అరూరి



**హసన్‌పర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల సీతంపేట గ్రామంలో నేతకానీ కులస్థుల అధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగిన బతుకమ్మ వేడుకల్లో బాగంగా బుధవారం చివరి రోజు ముగింపు వేడుకల్లో పాల్గొన్న బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఆత్మగౌరవ పండుగగా బతుకమ్మ ఆడుతారని ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ఒక్క సీతంపేట గ్రామంలోనే నేతకాని కులస్తులు దీపావళి నుంచి మూడు రోజుల పాటు బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తారని ఈ ఆచారాన్ని నేతకాని కులస్తులు వారి పూర్వీకుల నుంచి కొనసాగిస్తూ వస్తున్నారని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# దొర దురహంకారపూరిత మాటలు హాస్యాస్పదం

### బహుజన కులాల ఐక్యవేదిక



**పాలకుర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** నియోజకవర్గం లోని తొర్రూరు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాల్గొని మాట్లాడుతూ అరె ఒరేయ్ హౌలే అనే పదాలు తెలంగాణ సమాజాన్ని ముఖ్యంగా బహుజన సమాజాన్ని అవమానపరచరని బుధవారం బహుజన కులాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఇప్పటికే తెలంగాణలో రాజకీయాలలో బూతు సాహిత్యాన్ని ప్రవేశింపజేసి రాజకీయాలంటే ఏ రకమైన మాటలైన మాట్లాడొచ్చు అనే వరవడికి శ్రీకారం చుట్టిన కేసీఆర్ యావత్ తెలంగాణ ప్రజానీకం అంత చూస్తున్న సందర్భంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రజల చేత ఎన్నుకోబడ్డ ముఖ్యమంత్రి అన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని పాతరిసే విధంగా మాట్లాడడం ఇది భూస్వామ్య సమాజంలో చెల్లుబాటు అయింది ప్రజాస్వామ్య సమాజంలో ప్రజలందరి ఓట్లతో అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నటువంటి పెద్దలే ఇలాంటి అహంకారపూరిత మాటలు రేపటి రాబోయే తెలంగాణ సమాజం ఇట్లాంటి నీచమైన సంస్కృతిని అలవర్చుకోవాలా అని బహుజన కులాల ఐక్యవేదిక ప్రశ్నిస్తున్నది ఇప్పటికే పాలకుర్తి నియోజకవర్గం లో మూడు పర్యాయాలు ఏదో ఎలుగబెడతాడని ఎర్రబెల్లి దయాకర్ రావుకు అధికారాన్ని కట్టబెడితే బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ వర్గాలకు మొండి చేయి చూపిన దయాకర్ రావు ఇక్కడ అనేక మండల కేంద్రాలతో పాటు అనేక గ్రామాలలో బీసీల పైన ఎస్సీల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు జరిగిన కనీస స్పందన లేనటువంటి ఎర్రబెల్లి దయాకర్ రావు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న శ్రేణులను కూడా మహిళలని కూడా చూడకుండా అసేవరే అనే భాషను ప్రయోగిస్తూ బీసీ సామాజిక వర్గాలను అవహేళనకు అవమానాలకు గురిచేస్తున్న అగ్రకుల దృహంకారాన్ని వంట పట్టించుకున్న దయాకర్ రావు అదే కోవలో కేసీఆర్ మాట్లాడం విడ్డూరం ఇప్పటికైనా రాజకీయాలలో ఒక వరవడిని సృష్టించేటటువంటి ఒక భాషా ప్రయోగం ఉండాలి తప్ప ఏది పడితే అది మాట్లాడితే చెల్లుదానుకుంటే బహుజన సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య నాయకులు మల్యాల లక్ష్మణ్ వల్లపు రాజు బొట్టు శ్రీధర్ గాదెపాక ప్రవీణ్ గొల్లూరి సురేష్ రాకేష్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ గన్‌పూర్‌లో ఇక ఆట మొదలైంది







### -ప్రధాన పార్టీలు మూడు అయినా రెండు పార్టీల మధ్య యుద్ధభేరి

**స్టేషన్ గన్‌పూర్, నవంబర్ 15, మనం న్యూస్ :** నవంబర్ 30 వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాన పార్టీలైన బిజెపి కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు బరిలో ఉన్నారు వారితోపాటు 19 మంది అభ్యర్థులు ఈ నియోజకవర్గంలో గెలుపు ఓటమికై సైఅంటే సై అంటున్నారు. ప్రధాన పార్టీలలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీలో ఉన్నారు గుండె విజయ రామారావు గతంలో ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా పనిచేశారు అయితే ఏ నియోజకవర్గ వాసి అయినప్పటికీ కూడా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం ఆయన కొంత ఇబ్బందిగా ప్రచారం చేస్తున్నారు ఎందుకంటే ఆయనతో పనిచేసిన మాదాస్ వెంకటేశు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు ఇప్పటికీ ఆయనకు దూరంగా ఉన్నారు ఇక భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాజీ మంత్రి ఉపముఖ్యమంత్రి శాసనసభ అనుభవం కలిగిన మాజీ ఉపముఖ్యమంత్రి శాసన మండలి సభ్యులు ప్రస్తుత ఎన్నికలలో బరిలో ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి గతంలో ఏ నియోజకవర్గంలో ఓటమి పాలైన ఇందిరా మరోసారి తప్పకుండా ఈ నియోజకవర్గంలో గెలిచి తీరుతానని నమ్మకంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటు అవుతుం ది మా నాయకుడు ముఖ్యమంత్రి అవుతాడని ప్రచారం చేస్తున్నారు.

గన్‌పూర్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ అనుకున్నాము .......

కానీ కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీల మధ్య పోటీ ఉంటుందని నియోజకవర్గంలో చర్చ కొనసాగుతున్నది ఒకరిని మించిన ఒకరు ప్రచారాలు నిర్వహిస్తున్నారు సభలు పెడుతున్నారు ఏకంగా గ్రామాలలో కడియం శ్రీహరి గెలుపు కోసం కూతుర్లు ప్రచారానికి దిగుతున్నారు. ఇంటింటా గడపగడప అంటూ ప్రతి మహిళకు బొట్టు పెడుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారుప్రతి మండలములో ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఇక కాంగ్రెస్ అభ్యర్థి మాత్రం సింగపురం ఏందిరా ఏకంగా రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి సభ నిర్వహించి కార్యకర్తలలో కాకుండా నాయకులలో ప్రజలలో మేము గెలుస్తామనే భీమా వ్యక్తం చేస్తున్నారు ఇక బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ప్రభుత్వ విధానాలపై నా గురిపెడుతున్నారు మరోసారి ప్రియాంక గాంధీని సైతం నియోజకవర్గానికి తీసుకువచ్చి తమ సత్తా ఏమిటో చూపుతామని తెలియజేస్తున్నారు.నవంబర్ 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును ఘనపూర్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఎన్నికల ప్రచారములో పాల్గొన్న విధంగా కడియం శ్రీహరి ఎత్తులు వేస్తూ తమదే విజయమంటూ గ్రామాలలో వాడవాడలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. నిన్నటి రోజున రేవంత్ రెడ్డి సమక్షంలో జడ్పిటిసి మారపాక రవిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే అందుకు మరొక ఎత్తు వేసి భారత రాష్ట్ర సమితిలో ముఖ్య నాయకులను చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టేషన్ గణపురంలో నువ్వా నేనా అన్న చందంగా ప్రచారాలు జరుగుతున్నాయి ఇక మిగిలింది 15 రోజులు మాత్రమే ఈ 15 రోజులలో ఎవరి బలాబలాలు ఎంత ఉంటాయో ఎవరిని ఎవరు పార్టీలో చేర్చుకుంటారు ఓటరి దగ్గరికి ఏ పార్టీలు వెలుతాయో అని వేచి చూడాల్సిందే మరి

# మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత నేనే తీసుకుంటా





**-కేసీఆర్ పథకాలతో పాటు నా సొంతంగా సేవ చేస్తా**

**-తట్టెడు మట్టి పోయనోళ్లు ఓట్ల కోసం ఊర్లకు వస్తాండ్లు**

**-ఐదేండ్లు ఏమీ చేయనోళ్లు మళ్లా ఐదేండ్లు గట్లనే ఉంటరు**

**-రాజకీయంగా ఎవరు ఎదిగిన ఆ కుటుంబం కుట్రలు చేస్తది**

**-మల్హార్‌రావుకు పేరు వస్తుందని ఆఫీసులు తీసుకురాలే**

**-మీ కళ్ల ముందు అభివృద్ధి మా సేవలు కన్పిస్తున్నయ్**

**-50 ఏండ్లు ఒకే కుటుంబానికి ఓట్లు వేస్తే ఏం చేసిండ్లని ఆలోచించాలే**

**-ఓటు విలువ తెలుసుకోకపోతే మళ్లా కాంగ్రెస్సోళ్లు మోసం చేస్తరు**

**-24 గంటల కరెంటు కావాలో 3 గంటలు కావాలో ఆలోచన చేయాలే**

**మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తా**

**-బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

**మల్హార్, నవంబర్ 15, మనం న్యూస్ :** నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆదరిస్తే అభివృద్ధితో పాటు అనేక సేవలు చేశానని, మరోమారు అవకాశంకల్పిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత నేనే తీసుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధూకర్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా బుధవారం మల్హార్ మండలం దబ్బగట్టు మల్లారం చిన్నతూండ్ల శాత్రాజుపల్లి అడువాలపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రచారం చేపట్టిన ఆయన గ్రామప్రజలు అభిమానులు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళహరతులతో నీరాజనాలు పలికారు. ఈసందర్బంగా ఆయన ఇంటింటికి వెళ్లి తన సేవలు చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి ఏడాది పేదింటి ఆడబిడ్డలకుపెండ్లి చేస్తానని ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో ఉండే పేద విద్యార్థులకు హస్టల్ వసతి కల్పిస్తానని ఆయన తెలిపారు. అంతేకుండా గతంలో కాంగ్రెస్ పాలకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో బిల్లులు మాయం చేసి మన సొంతింటి కలను విచ్ఛిన్నం చేశారని అన్నారు కానీ ఈసారి గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరీ చేయించి మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి గొప్పగా ఇంటి నిర్మాణం చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో పాటు తాను సొంతంగా సేవా కార్యక్రమాలను చేస్తానన్నారు. అనేక ఏండ్లు అదికారంలో ఉండి గొప్ప గొప్ప పదవులు పొందినా తట్టెడు మట్టిపోయని కాంగ్రెస్సోళ్లు ఈనాడు ఓట్ల కోసం మళ్లా మన ఊర్లకు వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాను ఇన్నిసేవలు అభివృద్ధి చేసినా అబద్దాలు అసత్యప్రచారాలు చేసి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఈ ప్రాంత ప్రజలు ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదేండ్లు మా ప్రభుత్వం లేదన్నరే కానీ ఏ ఆడబిడ్డ పెండ్లికి సాయం చేశారా అని ఆయన అన్నారు. ఐదేండ్లలో ఏమీ చేయనోళ్లు మళ్లా ఐదేండ్లు ఏం చేస్తరని ఆలోచన చేయాలన్నారు. మళ్లీ ఐదేండ్లు ఇలాగే పాలిస్తారే తప్ప వాళ్లు ఏమీ చేయరన్నారు. మంథని నియోజకవర్గంలో ఎవరు రాజకీయంగా ఎదిగినా ఆ కుటుంబం కుట్రలు చేస్తుందని, ఈ ప్రాంతానికి చెందిన వెలమలు, రెడ్డిలను రాజకీయంగా అణిచివేసిన చరిత్ర వాళ్లదేనన్నారు. ఓ బీసీ బిడ్డగా తాను ఈ స్థాయికి ఎదిగితే అనేక కుట్రలు, అబద్దాలు, అసత్య ప్రచారాలతో రాజకీయ సమాధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నా మల్హార్ మండలానికి ప్రభుత్వ కార్యాలయాలను తీసుకురాకుండా మండల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన విషయాన్నిమర్చిపోతారా అని ఆయన అన్నారు. ఈ ప్రాంత మట్టిలో మాణిక్యంలా ఒక మెరుపులా ప్రజల మనిషిగా ప్రజల మనస్సును దోచుకున్న నాయకుడు మల్హార్‌రావు అన్నారు ఆయన హయాంలోనే మల్హార్ మండలం అభివృద్ధి చెందిందే కానీ అటు తర్వాత ఒక్క అడుగు ముందు సాగలేదన్నారు. కీశే మల్హార్‌రావు పేరును ఈ మండలానికి పెట్టడాన్ని కాంగ్రెస్సోళ్లు జీర్ణించుకోలేక కళ్లలో కారం పోసుకున్నారని అన్నారు. మల్హార్ రావు తర్వత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అభివృద్ధికి బాటలు పడ్డాయని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి విషయాలపై చర్చించుకోవాల్సిన మండల ప్రజలు అక్కరకు రాని విషయాలను చర్చిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి సేవలు మీ కళ్ల ముందే కన్పిస్తున్నాయని అన్నారు ఆనాడు ఈనాడు తాను మీ ఇంటి ముందే తిరుగుతున్నానని అదికారం పదవులు వచ్చాక మకాం ఎక్కడికి మార్చలేదన్నారు. 50 ఏండ్లుగా ఒకే కుటుంబానికి మనం ఓట్లు వేస్తున్నా వాళ్లు మనకు ఏం చేశారని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, కనీసం మండలానికి ఒక్క రోడ్డు సౌకర్యం కల్పించారా అని ఆయన అన్నారు. మనం వేసే ఓటు మన కనీస అవసరాలు తీర్చే విదంగా ఉండాలే కానీ ఎవరికో అదికారం ఇవ్వడానికి ఉండకూడదన్నారు. ఇన్నాళ్లు మనకు ఓటు విలువ తెలియని,ఓటు వేసే ముందు ఆలోచన చేస్తలేమని కాంగ్రెస్సోళ్లు అనుకుంటున్నారని అలాంటి పరిస్థితులు రాకూడదని ప్రతి ఒక్కరు చైతన్యవంతులై ఆలోచనతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇన్నాళ్లు మా దగ్గరు ఏమీ లేవన్నోళ్లు ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం గడియారాలు ఇస్తున్నారని, రేపు చీరలు పైసలు కూడా ఇస్తారని ఆయన అన్నారు. ఓట్ల కోసం నోట్లకట్టలతో వస్తున్న వాళ్ల గురించి ఆలోచన చేయాలని ఆయన అన్నారు. ఒక రైతు బాగుంటేనే సబ్బండ వర్గాలు బాగుపడుతాయని సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఇందులో 24 గంటల కరెంటు రైతుబందులాంటి పథకాలపై కాంగ్రెస్సోళ్లు మాట్లాడుతున్నతీరును ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. 24 గంటల కరెంటు అవసరంలేదని రైతుబందు దుబారా ఖర్చు అంటున్నారని ఆయన గుర్తు చేశారు. 24 గంటల కరెంటు అవసరం లేదని మూడు గంటలు మాత్రమే చాలని, ప్రతి రైతు 10 హెచ్‌పీ మోటారు పెట్టుకుంటే గంటకు ఎకరం నీళ్లు పారుతాయని లెక్కలు చెబుతున్నారని ఈ ప్రాంతంలో ఏరైతైనా 10 హెచ్‌పీ మోటారు వాడుతున్నాడా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి లెక్కలతో కాంగ్రెస్సోళ్లు మోసం చేస్తారని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ఆరు గ్యారెంటీలేని పథకాలను ముందుకు తీసుకువస్తున్నారని ఆనాడు పదేండ్లు అదికారంలో ఉండి రూపాయి పింఛన్ పెంచనోళ్లు ఆరు పథకాలు ఎలా అమలు చేస్తారన్నారు. కాంగ్రెస్సోళ్లు ఏ పథకం అమలు చేయాలన్నా ఢిల్లీకిపోయి బాస్‌లతో ఆలోచనలు చేస్తారని కానీ బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే బాస్‌లని ప్రజల అవసరాలను గుర్తించే పథకాలు అమలు చేస్తామన్నారు. 24 గంటల కరెంటు కావాలో కాంగ్రెస్సోళ్ల మూడు గంటల కరెంటు కావాలో రైతులు ఆలోచన చేయాలన్నారు. మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా కాకుండా మీ సేవకుడిగా ఐదేండ్లు సేవ చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## భద్రాచలం వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీ

**-ప్యాకేజీ స్టార్ ఎవరో ప్రజలకు తెలుసు**

**-బుచ్చయ్య పై నిందలు వేస్తే ప్రజలే పాతలానికి తొక్కుతారు**

**-ఎమ్మెల్సీ తాతా మధు**



**వాజేడు, నవంబర్ 15, మనం న్యూస్ :** భద్రాచలం పట్టణం, భద్రాచలం నియోజకవర్గం వెనుకబాటు కారణం అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. వాజేడు మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ అధ్యక్షతన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాతా మధు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో అధికారంలో ఉన్న పార్టీ మీరే , భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటకు కారణం ఆనాటి డ్రాఫ్ట్ కమిటీ కాంగ్రెస్ పెద్దలేనని ఆయన ఆరోపించారు. కాగా భద్రాచలం ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు ఉన్న పొదెం వీరయ్య ఎక్కడ కూడా అభివృద్ధి చేయకపోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొన్ని వందల సంవత్సరాలుగా అంటరానితనానికి గురైన ఒక సామాజిక వర్గానికి మేలు చేసే యోచనలో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెడితే వాళ్ల దగ్గర నీ అనుచరులతో వసూల్ దందాకు పాల్పడి, ఇప్పుడు ఎక్కడ ఓట్లు జారిపోతాయోనని హైదరాబాద్ కాంట్రాక్టర్ల దగ్గర నుండి డబ్బులు తీసుకువచ్చి కొంతమందికి ఇచ్చారనే సమాచారం మాకు వచ్చిందని ఎన్నికల తర్వాత నీ బండారం బయటపెట్టి నీ భరతం పట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

భద్రాచలానికి క్రొత్త బిక్షగాడు బాలసాని ....

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాచలానికి కొత్త బిచ్చగాడు, అసలైన ప్యాకేజ్ స్టార్ బాలసాని లక్ష్మీనారాయణ అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర నుండి ఎన్ని కోట్లు తీసుకొచ్చావు ఇప్పుడు ఎన్ని కోట్లకు అమ్ముడుపోయావో నాకు తెలియదా అని సూటి ప్రశ్న విసిరారు. నువ్వు బురద రాసుకున్నదే గాక మిగతా వారికి రాయాలని చూస్తే... ఒప్పుకొని బోదెబోయిన బుచ్చయ్యను మిగతా నీ వెంట రాని నాయకులను ప్యాకేజ్ స్టార్ లని ఆరోపించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని దుయ్యబట్టారు. వృత్తిరీత్యా ప్రజా సేవకుడు ఈ భద్రాచలం నియోజకవర్గం లో పుట్టి పెరిగిన మీ గిరిజన బిడ్డ ఆయన తెల్ల వెంకటరావును కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. వచ్చే ప్రభుత్వం మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే, కాబోయే ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అని ధీమా వ్యక్తం చేస్తూ ఎన్నికల అనంతరం మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో వెంకట్రావు ఎమ్మెల్యేగా భద్రాచలం అభివృద్ధి ఎలా ఉంటుందో చూడబోతారని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ కల్లగోల్లి మాటలకు, ప్రలోభాలకు, లోను కాకుండా కారు గుర్తుపై ఓటు వేసి అసలైన నాయకుడిని ఎన్నుకోవాలని మీడియా ద్వారా ప్రజలను అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, శ్యామల శారద, సోమిరెడ్డి నరసింహారావు, తల్లడి పుష్పలత, ఎల్లయ్య, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**పాలకుర్తి, నవంబర్ 15, మనం న్యూస్ :** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంటెస్టెడ్ ఎంపీటీసీ, కురుమ సంఘం నాయకులు జోగు మల్లయ్య, మట్టా రాములు సహా 20 మంది బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడుతుందని, మన గ్రామాలు బాగుపడతాయని తెలిపారు.